Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు ఆర్‌సి ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 261 | హైదరాబాద్ | బుధవారం 05 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్

నటి త్రిషపై అనుచిత వ్యాఖ్యలపై టీవీకే కేసు

చెన్నైలోని ఉదయనిధి నివాసానికి పోలీసులు

అరెస్ట్‌ను అడ్డుకునేందుకు

డీఎంకే నేతల యత్నం.. స్వల్ప ఉద్రిక్తత

హైడ్రామా మధ్య తంజావూరుకు తరలింపు

అరెస్ట్‌పై మద్రాస్ హైకోర్టు విచారణ

న్యాయస్థానం ఆదేశాల మేరకు

స్టేషన్ బెయిల్‌పై విడుదల

చెన్నై, ఆగస్టు 4: సినీ నటి త్రిషపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో తమిళనాడు ప్రతిపక్ష నేత, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్ అయ్యారు. మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు విచారణ అనంతరం ఆయన్ను స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలపై టీవీకే మహిళా విభాగం నేతలు సోమవారం రాత్రి తంజావూర్

- మిగతా 2వ పేజీలో



దక్షిణ కాశీగా పేరున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విషయంలో ఎవరికీ పట్టింపు లేకుండా పోయింది. ఆలయంలో సమస్యలతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షల్లో ఆదాయం వస్తున్న ఈ ఆలయంలో భక్తులకు కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో రూ. 50 కోట్లు, 2024-25 బడ్జెట్‌లో రూ. 100 కోట్లు విడుదల చేసింది.

# ఎవరికీ పట్టని ఎములాడ రాజన్న!

## రూ. వందల కోట్లతో అభివృద్ధి.. పనులు పర్యవేక్షించే వారే కరువు

- పాలక మండలి లేక పరేషాన్
- భక్తులను పట్టించుకోని ఉద్యోగులు
- కనీస సదుపాయాలు లేవని ఆందోళన

(ప్రజాతీర్పు ప్రతినిధి, వేములవాడ)

అయితే ప్రస్తుతం వేములవాడ ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు కొనసాగుతుండగా... తాజాగా మరో 99.40 కోట్ల నిధులు విడుదల చేస్తూ సంబంధిత శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తంగా ఇప్పటివరకు రాజన్న రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 249 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్టు అయింది. నిధుల విడుదల విషయంలో భక్తులు సంతోషంలో ఉన్నా.. ఆలయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు విస్మరించారనే అపవాదును ఎదుర్కొంటున్నారు.

**పదేళ్లుగా ఉత్సవ కమిటీయే..**

శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి విషయంలో ముందడుగు పడటం లేదు. యాదాద్రి ఆలయ ట్రస్ట్ బోర్డును నియమించిన ప్రభుత్వం 14 ఏళ్లుగా వేములవాడ ఆలయ ధర్మకర్తల మండలిని పట్టించుకోవడం లేదు. ఏటా ఉత్సవ కమిటీలతో నడిపిస్తోంది. ఆలయంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇవన్నీ స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. కానీ, ఈ పనులకు సరైన జవాబుదారీ ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. లక్షలాది మంది భక్తులు వచ్చే ఆలయం కనీస సదుపాయాలకు ఎవరిని అడగాలని ప్రశ్నిస్తున్నారు. కేవలం మహాశివరాత్రి సందర్భంగా నియమించే ఉత్సవ కమిటీ అంతవరకే పరిమితం.. ఆ తర్వాత ఆలయాన్ని

- మిగతా 2వ పేజీలో



## ప్రతి గింజకూ లెక్క

డిఫాల్ట్ మిల్లర్లపై ఉక్కుపాదం

ప్రతి రూపాయి, ప్రతి గింజను వసూలు చేస్తాం

దశాబ్ద కాలం సీఎంఆర్ వ్యవస్థపై సమగ్ర ఆడిట్

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 4 : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవస్థపై గత పది నుంచి పన్నెండు సంవత్సరాల కార్యకలాపాలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ధాన్యం సేకరణ నుంచి బియ్యం అప్పగింత వరకు జరిగిన ప్రతి లావాదేవీ, మిల్లర్ల వారీగా డిఫాల్ట్లు, పెండింగ్ బకాయిలు, రికవరీలు, విజిలెన్స్ దర్యాప్తులు, న్యాయపరమైన చర్యలు, అమలు వ్యవస్థలను క్షుణ్ణంగా సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి లోపాలకు తావులేకుండా సమ గ్ర సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం పౌరసరఫరాల శాఖపై ఉన్నతస్థాయి

- మిగతా 2వ పేజీలో



## వాషింగ్టన్‌లో విస్తరిస్తున్న కార్చిచ్చు..

అత్యవసర పరిస్థితి విధింపు

అమెరికాలో అగ్నికీలలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. వాషింగ్టన్ రాష్ట్ర పరిధిలోని అటవీ ప్రాంతాన్ని కార్చిచ్చు దహించి వేస్తుండగా, సమీపంలోని వేల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాజాగా మరో 60వేలమందిని తాత్కాలిక శిబిరాలకు పంపారు. మంటలకు కారణమని భావిస్తున్న స్పోకేన్‌కు చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వాషింగ్టన్ వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో కార్చిచ్చు విస్తరించింది. వందల భవనాలు అగ్నికి ఆహుతయ్యాయి. స్పోకేన్ ప్రాంతంలో మంటలు కొనసాగుతుండడంతో వాటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బలమైన గాలులు, పొడి వాతావరణం కారణంగా మంటలను నియంత్రించడం సవాలుగా మారింది. నష్టం తీవ్రతను అంచనా వేస్తున్నట్లు స్పోకేన్ మేయర్ లీసా బ్రౌన్ వెల్లడించారు. తాజా పరిణామాలపై

- మిగతా 2వ పేజీలో



# నేతల మేకోవర్!

యూత్ టార్గెట్‌గా కార్యక్రమాలు.. జెన్‌జీ దెబ్బకు మారుతున్న వ్యూహం

పాత పద్ధతులకు స్వస్తి.. రీల్స్.. షార్ట్ స్క్రోల్‌పై దృష్టి

పీఆర్ గ్రూపులకు చేతినిండా పని.. ఢిల్లీ నుంచి గల్లీ వరకు అదే తీరు..

జెన్‌జీ దేశ రాజకీయాల్లో ఇప్పుడో సంచలనం. మొన్నటి జంతర్‌మంతర్ ధర్నాతో సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్రమోదీ నుంచి గల్లీ లీడర్ వరకు జెన్‌జీ జపం చేస్తున్నారు. తాజాగా బీహార్‌లో 30 ఏళ్లుగా తిరుగులేని బీజేపీ ఓటమి వెనుక జెన్‌జీ పాత్ర లేదని చెప్పలేం. అక్కడ ప్రశాంత్‌కిషోర్ సాధించిన సంచలన విజయం వెనుక యువత కీలకపాత్ర పోషించిందని భావిస్తున్నారు. దీంతో రాజకీయాల్లో మనుగడ సాగించాలంటే జెన్‌జీ దారిలో నడవాలనే భావనకు వచ్చేశారు రాజకీయ నాయకులు. ఇందుకోసం తమనుతాము అర్జెంట్‌గా మేకోవర్ చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

(ప్రజాతీరు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

డిజిటల్ మీడియా ప్రపంచంలో వచ్చిన తరం మార్పు, జెన్ జీ ఓటర్ల ఆవిర్భావం రాజకీయాలపై కూడా పడింది. 18 నుండి 27 ఏళ్ల వయస్సు గల ఈ కొత్త తరం ఓటర్లు ఫేస్‌బుక్‌ను దాదాపుగా పక్కన పెట్టేశారు. ఎక్స్‌ను కేవలం సమాచారం, వార్తల అప్‌డేట్ల కోసం మాత్రమే వాడుతున్న ఈ తరం.. రోజులో అత్యధిక సమయాన్ని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, షార్ట్స్ స్క్రోల్ చేయడానికే కేటాయిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం కేంద్ర మంత్రులను యువతను ఆకట్టుకునేందుకు ఇన్‌స్టా రీల్స్ వేదికగా కంటెంట్ రూపొందించాలని ఇటీవల ఆదేశించడం ఈ వేదిక ప్రాముఖ్యతకు నిదర్శనం. సాంప్రదాయ మేనిఫెస్టోలు, గంటల తరబడి ఇచ్చే ఉపన్యాసాలు వినే ఓపిక నేటి నిశ్శబ్ద ఓటర్లకు లేదు. 15 నుండి 30 సెకన్ల వ్యవధిలోనే బలమైన రాజకీయ సందేశాన్ని స్పష్టంగా, వినోదాత్మకంగా చెప్పడం ఇక్కడ ప్రధాన సవాలు. దీంతో నేతలు పార్లమెంట్, అసెంబ్లీ వేదికలపై నుంచి మాట్లాడేటప్పుడు కూడా జెన్ జీ భాషలోని పదాలను వాడటమే కాకుండా, తాము చేసే అభివృద్ధినైనా, ప్రత్యర్థులపై వేసే సెటైర్లయినా నేరుగా కంటిని

- మిగతా 2వ పేజీలో




## అమెరికా వీసాల పునరుద్ధరణకూ కొత్త ఫీజులు!

వాషింగ్టన్: వీసాల పునరుద్ధరణకూ కొత్త రుసుములు అమలు చేయాలని అమెరికా యోచిస్తోంది. హెచ్-1బీ, ఎల్-1 వీసాలపై భారం పెంచడం వల్ల భారతీయ వృత్తి నిపుణులపై ఎక్కువగా ప్రభావం పడే అవకాశం ఉంది. ఎందుకంటే

- మిగతా 2వ పేజీలో



## థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే 'నో ఫ్యూయల్'!

సుప్రీం కోర్టు

ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం వీటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని

- మిగతా 2వ పేజీలో



## మసాలా దినుసుల కల్తీ

### 25,300 కిలోల సరకు స్వాధీనం

కాటేదాన్ కేంద్రంగా కల్తీ రాకెట్ గుట్టురట్టు.. ముగ్గురు నిందితుల అరెస్ట్

లింకులు గుర్తించేందుకు సిట్.. నగర సీపీ వీసీ సజ్జనర్ వెల్లడి

2లో

# ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులను ఆశ్రయించగా, ఉదయనిధిపై మొత్తం తొమ్మిది సెక్షన్లపై కేసులు నమోదయ్యాయి. పోలీసులు మంగళవారం ఉదయం చెన్నైలోని ఉదయనిధి నివాసానికి చేరుకున్నారు. ఇంటి వద్ద పోలీసులను అడ్డుకునేందుకు డీఎంకే నేతలు ప్రయత్నించారు. దీంతో అక్కడ హైడ్రామా చోటుచేసుకున్నది. డీఎంకే నేతలను ఛేదించుకుని పోలీసులు ఇంటి లోపలికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులను ఉదయనిధి సతీమణి కిరుత్తిక అడ్డుకునే ప్రయత్నాం చేశారు. తన భర్త స్నానానికి వెళ్లారని, కాసేపు వేచిచూడాలని చెప్పారు. ఇంట్లో పనులు పూర్తి చేసుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. దీంతో పోలీసులు గంటపాటు ఇంట్లోనే కూర్చుకున్నారు. తర్వాత ఉదయనిధి అనేక ఫోన్‌కాల్స్‌తో ఎక్కువ సేపు సమయం గడిపారు. పోలీసులు చివరకు చొరవ తీసుకుని ఉదయనిధిని ప్రత్యేక వాహనంలో తంజావూరులోని సెంగిపట్టి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామంతో తమిళనాడు రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీస్‌స్టేషన్‌కు పెద్దఎత్తున డీఎంకే శ్రేణులు చేరుకున్నాయి. పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీసులపైకి చెప్పులు విసిరారు. అలాగే, తంజావూరు, తిరుచ్చి, మధురైలో టీవీకే నేతల దిష్టిబొమ్మలను దహనం చేశారు. పలుచోట్ల పోలీసులు, డీఎంకే నేతలకు మధ్య తోపులాట జరిగింది. ఘర్షణలో పలువురు డీఎంకే నేతలు క్షతగాత్రులయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసులు ముందస్తుగా డీఎంకే ఎమ్మెల్యే పన్నీర్ సెల్వంతో సహా పలువురు ముఖ్యనేతలను హౌస్ అరెస్ట్ చేశారు.

### బెయిల్‌పై విడుదల

తన అరెస్ట్‌పై ఉదయనిధి ముందస్తుగా మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్‌పై హైకోర్టు అత్యవసర విచారణ చేపట్టింది. నిందితుడు విచారణకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం ఆదేశించింది. విచారణ పూర్తి కాగానే ఆయన్ను స్టేషన్ బెయిల్‌పై విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఉదయనిధి విడుదలయ్యారు. దీంతో డీఎంకే నేతలు ఊపరి పీల్చుకున్నారు.

### అరెస్టును జోక్‌గా తీసుకుంటున్నా: ఉదయనిధి

పోలీసులు తనను అరెస్ట్ చేయడాన్ని జోక్‌గా తీసుకుంటున్నానని ఉదయనిధి స్టాలిన్ మీడియా ఎదుట వెల్లడించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. చట్టపరంగానే ఈ కేసును ఎదుర్కొంటానని తెలిపారు.

### సీఎం.. రీల్స్ చేసుకోవడానికి పనికొస్తారు: మాజీ సీఎం స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఒక డమ్మీ అని, ఆయన కేవలం రీల్స్ చేసుకోవడానికే పనికొస్తారని మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ విరుచుకుపడ్డారు. తన కుమారుడు ఉదయనిధి అరెస్ట్‌పై ఆయన తీవ్రంగా స్పందించారు. సీఎం అహంకార వైఖరి అవలంబిస్తున్నారని, అది ఎప్పటికైనా వినాశనానికే దారి తీస్తుందని నిప్పులు చెరిగారు. కావేరీ జలాల హక్కులను సాధించడంలో, పొరుగు రాష్ట్రం నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోవడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులు కన్నీరు మున్నీరవుతుంటే, ముఖ్యమంత్రితోపాటు మంత్రులు మాత్రం సినిమాలు చూస్తూ మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఒక జోకర్ క్యాబినెట్ నడుస్తోందని మండిపడ్డారు. తమ పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఉదయనిధిని అరెస్ట్ చేశారని ఆరోపించారు.

# వాషింగ్టన్‌లో విస్తరిస్తున్న కార్చిచ్చు..

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడిన తర్వాత.. వాషింగ్టన్ రాష్ట్ర గవర్నర్ బాబ్ ఫెర్గూసన్ రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. కార్చిచ్చు (ఔఅశ్రీఎటఅతీవ) వేగంగా వ్యాపిస్తుండడంతో ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరోవైపు ఈ వారం ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### ఇరాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకండి: అమెరికా

మంటలు చెలరేగుతున్న ప్రాంతాల్లో డ్రోన్‌లు (ఐతీశీఅవం) ఎగరవేయడంపై నిషేధం విధిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అటువంటి చర్యలను చట్టవిరుద్ధంగా పరిగణిస్తామన్నారు. సహాయక చర్యలు కొనసాగిస్తున్న అగ్నిమాపక విమానాలు, హెలికాప్టర్లకు అవి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. డ్రోన్‌ల వల్ల ఆదివారం 26 సార్లు అగ్నిమాపక కార్యకలాపాలకు అంతరాయం కలిగిందని తెలిపారు.

# అమెరికా వీసాల పునరుద్ధరణకూ కొత్త ఫీజులు!

(మొదటి పేజీ తరువాయి)

హెచ్-1బీ వీసా గడువు పొడిగింపును కోరుతూ దరఖాస్తులు చేసేవారిలో వీరు అధికంగా ఉంటారు. ఇప్పటివరకు కొత్తగా ఇలాంటి వీసాలు జారీ చేయడానికి అదనపు రుసుమును ట్రంప్ సర్కారు వసూలు చేస్తోంది. ఇప్పుడు రెన్యువల్ సమయంలోనూ పెంచడం వల్ల అమెరికాలో విదేశీయుల చేత పని చేయించుకుంటున్న యాజమాన్యాలపైనా భారం పెరగనుంది. అత్యంత నిపుణులైన విదేశీ కార్మికులకు కొత్తగా హెచ్-1బీ వీసాలు ఇచ్చేందుకు లక్ష డాలర్ల రుసుము వసూలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై కోర్టులో అమెరికా సర్కారుకు ఎదురుదెబ్బలు తగిలిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో తాజా ప్రతిపాదన తెరపైకి వస్తోంది. హెచ్-1బీ, ఎల్-1 కోసం పిటిషన్ సమర్పించే యాజమాన్యాలకు ప్రస్తుతం ఫీజు వర్తిస్తోంది. లేదా ఒక విదేశీ కార్మికుడు వేరే యాజమాన్యం పరిధిలోకి వెళ్లినప్పుడూ అమలవుతోంది. కొత్త నిబంధన అమల్లోకి వస్తే ఒకే యాజమాన్యం తమకు సంబంధించిన ఉద్యోగి వీసా పొడిగింపునకు దరఖాస్తు చేసినా ఇది వర్తిస్తుంది. ప్రస్తుతం యాజమాన్యాలు కనీసం 4,000 డాలర్లు చొప్పున చెల్లిస్తున్నాయి. రుసుములు పెరిగితే సాంకేతిక రంగంలో ఉన్నవారిని కొనసాగించడానికి ఎక్కువ భారం మోయాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఏటా 15 కోట్ల డాలర్లకు పైగా అదనపు ఆదాయం వస్తుందని అమెరికా అంచనా వేస్తోంది.

# నేతల మేకోవర్..!

(మొదటి పేజీ తరువాయి)

చూస్తూ మాట్లాడే సెల్ఫీ వీడియో ట్రెండ్‌ను ఆశ్రయిస్తున్నారు.

### పీఆర్ గ్రూప్‌లకు గిరాకీ..

ఈ రీల్స్ విప్లవంలో వ్యూహాత్మక ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. టాప్-డౌన్ ప్రచారానికి అలవాటుపడిన పాత తరం ఐటీ సెల్ మోడల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తిగా వికటిస్తోంది. అల్గారిథమ్ చాలా క్లిష్టమైనది. కొద్దిగా డ్రామా, కృత్రిమత్వం కనిపించినా జెన్ జీ నెటిజన్లు ఆ వీడియోలను క్షణాల్లో మీమ్స్‌గా మార్చి, ట్రోల్స్ రూపంలో ప్రచారం చేస్తున్నారు. సారాంశంలో, లైక్‌లు, వ్యూస్ సాధించడం సులభమే అయినప్పటికీ, నిమిషాల్లో ముగిసిపోయే ఈ రీల్స్ ప్రభావాన్ని ఓట్ల రూపంలోకి మార్చడం రాజకీయ శ్రేణులకు కొత్త లీగల్, కమ్యూనికేషన్ సవాలుగా మారింది. ఇందు కోసం రాజకీయ నేతలు పెద్ద ఎత్తున పీఆర్ గ్రూపుల్ని హైర్ చేసుకుంటున్నారు. వారు ఇచ్చే స్క్రిప్టుల ప్రకారం నడుచుకునేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు మారిపోయే జెన్ జీ ఆలోచనల్ని అందుకోవడం అంత తేలిక కాదు. అయినా నేతలు ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవడం లేదు.

# ఎవరికీ పట్టని ఎములాడ రాజన్న!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులపై వదిలేశారు. దీంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ ఆలయ ప్రతిష్ఠను మంటగలుపుతున్నారు. భక్తులను గాలికి వదిలేశారన్న విమర్శలు వస్తున్నాయి.

### కొరవడిన పర్యవేక్షణ

ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కట్టుబడి ఉంది. వందల కోట్ల రూపాయలను కేటాయిస్తోంది. ఇవన్నీ కేవలం స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షించాల్సి వస్తోంది. లేదంటే అధికారులే చూసుకోవాలి. కానీ, అధికారులు ఆలయాన్ని పర్యవేక్షించేందుకే సమయం కేటాయించడం లేదు. దీంతో ఈ పనులన్నీ ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. ఆలయ ఆదాయంపై దృష్టి పెట్టిన అధికారులు ఇతర విషయాలను పట్టించుకోవడం లేదు. మహాశివరాత్రి వంటి ప్రత్యేక రోజుల్లో మినహా మిగిలిన రోజుల్లో భక్తులను గాలికి వదిలేశారు.



వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండగా, వారికి సౌకర్యాలు కల్పించే ఉద్యోగుల సంఖ్య మాత్రం తగ్గుతూ వస్తోంది. ఇక్కడ పని చేసే ఉద్యోగులు బదిలీపై వెళ్లగా, పలు శాఖలో ఖాళీలు ఉన్నాయి. ఇక ఉన్న ఉద్యోగులు సైతం ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. ఏ విషయం అడిగినా సార్ ఈ రోజు రాలేదు అన్న సమాధానమే వినిపిస్తోంది. ఎవరైనా వీఐపీలు వచ్చే సందర్భంలో కనిపించే అధికారులు సామాన్య భక్తులకు సదుపాయాలు కల్పించే సమయంలో మాత్రం కనిపించడం లేదు. దగ్గరలో ఉన్న కరీంనగర్, హైదరాబాద్ నుంచి వచ్చి పోయే అధికారులు హాజరు పడిందా? లేదా అన్నది చూసుకుని చక్కా పోతున్నారని భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆలయానికి వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

# మసాలా దినుసుల కల్తీ

- 25,300 కిలోల సరకు స్వాధీనం
- కాటేదాన్ కేంద్రంగా కల్తీ రాకెట్ గుట్టురట్టు.. ముగ్గురు నిందితుల అరెస్ట్
- లింక్‌లు గుర్తించేందుకు సిట్.. నగర సీపీ వీసీ సజ్జనర్ వెల్లడి

హైదరాబాద్: అక్రమార్కులు నాసిరకం సుగంధద్రవ్యాలు కొనుగోలు చేసి వాటికి వస్త్ర రంగులను(ఫ్యాబ్రిక్ కలర్స్) కలిపి మార్కెట్‌ను ముంచెత్తుతున్నారు. కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న మసాలాల కల్తీ రాకెట్‌ను హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్(హెచ్-ఫాస్ట్) బట్టబయలు చేసింది. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి, 25,300 కిలోల కల్తీ మసాలా దినుసులను స్వాధీనం చేసుకుంది. బంజారాహిల్స్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ విజయ్‌కుమార్, హెచ్-ఫాస్ట్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఇన్‌స్పెక్టర్లు రంజిత్, అంజయ్య, ఎస్సైలు శంకర్, కృష్ణ, అఖిల్ బృందంతో కలసి సీపీ వీసీ సజ్జనర్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

### కల్తీ కింగ్ మెకానికల్ ఇంజినీర్

హైదరాబాద్ బేగంబజార్‌కు చెందిన రాహుల్‌భాటి, విశాల్‌పనావర్, దులిచంద్ కచ్చావర్ మసాలా దినుసుల హోల్‌సేల్ వ్యాపారులు. వీరిలో రాహుల్‌భాటి మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. సుగంధద్రవ్యాల కొనుగోలు కోసం యూపీ, ఎంపీ వెళ్లివస్తుండేవాడు. ఆ రెండు రాష్ట్రాల్లో పెద్దఎత్తున మసాలా దినుసులు కల్తీ చేస్తున్నట్టు గమనించాడు. విశాల్‌పనావర్, కచ్చావర్‌లు వాము, మెంతులు, నువ్వులు, సోంపు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ రిటైల్‌గా, హోల్‌సేల్‌గా విక్రయించేవారు. వీరు ముగ్గురు యూపీ, ఎంపీల్లో కల్తీ పాఠాలు నేర్చుకుని కాటేదాన్ అడ్డాగా కుటీర పరిశ్రమ ముసుగులో దందా చేపట్టారు. చాలా కాలంగా కల్తీ సరకులను ఏపీ, తెలంగాణలకు సరఫరా చేస్తున్నారు. హెచ్-ఫాస్ట్ బృందానికి లభించిన చిన్న ఆధారంతో కూపీ లాగితే ఈ దందా వెలుగులోకి వచ్చింది. నిందితులపై మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

### కల్తీ ఇలా...

యూపీ, ఎంపీ నుంచి తెచ్చుకున్న వాము, లవంగాలు, సోంపు తదితర దినుసులను గ్రేడింగ్ మెషిన్‌తో నాణ్యమైన వాటిని వేరు చేస్తారు. వ్యర్థాలను నిల్వ చేస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి సెకండ్ గ్రేడ్, వృథాగా పడేసిన మసాలా దినుసులను తక్కువ ధరకు కొని కాటేదాన్‌లోని గోదాముకు తరలిస్తారు. మిక్సింగ్ మెషిన్, ప్రమాదకరమైన రసాయనాలు రంగులు ఉపయోగించి పనికిరాని మసాలా దినుసులను నాణ్యమైనవిగా బోల్తా కొట్టించేలా మార్చేస్తారు. టెక్స్‌టైల్ ఇండస్ట్రీలో దుస్తులకు ఉపయోగించే ఫ్యాబ్రిక్ కలర్స్‌ను మసాలా దినుసుల కల్తీకి ఉపయోగిస్తున్నారు. జుట్టుకు వేసే హెయిర్ డై, బుష్ సింథటిక్ ఆరెంజ్, రెడ్, బ్లూ రంగులు, టాల్కం పౌడర్, రైస్ బ్రాన్ ఆయిల్‌తో వాము, జీరా, లవంగాలు, సోంపులను కల్తీ చేస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకెట్లలో చేర్చి విక్రయిస్తున్నారు. అంతర్రాష్ట్ర ముఠాలతో సంబంధాలు, కల్తీ మూలాలను గుర్తించేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు సీపీ సజ్జనర్ చెప్పారు. కల్తీరాయుళ్లను పట్టుకున్న వారిని సీపీ అభినందించి రివార్డులు అందజేశారు.

# థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే 'నో ఫ్యూయల్'!

## సుప్రీం కోర్టు



ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం (ూబజూతీవఎవ జశీబతీ).. వీటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ముఖ్యంగా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించాలని, ఇందుకోసం ఓ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని సూచించింది. మోటార్ వాహనాల చట్టంలోని నిబంధనలను పాటించకపోవడాన్ని ప్రస్తావించిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.. దేశంలోని రహదారులపై తిరుగుతున్న వాటిలో సగానికిపైగా వాహనాలకు బీమా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొంది.

### అప్పుడు శశికళ.. ఇప్పుడు త్రిష: వివాదాల ఉదయనిధి..!

బీమా లేని వాటికి బంకుల్లో ఇంధనం నిరాకరించడం వల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయని సుప్రీం కోర్టు పేర్కొంది. బీమా లేని వాహనాలను గుర్తించడం, మరోవైపు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉందా?లేదా అనే విషయం యజమానులకు తెలియజేయడంలో దోహదపడుతుందని అభిప్రాయపడింది. జాతీయ రహదారులపై భారీ సంఖ్యలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, టోల్ ప్లాజాల వద్ద ఏర్పడుతున్న పొడవైన క్యూల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. ఇటువంటి కారిడార్లలో పైలట్ ప్రాజెక్టులను అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

# కొండపోచమ్మలో కదలిక!

## రిజర్వాయర్ నిర్మాణంలో రూ.2,898 కోట్ల అక్రమాలు

- లోతైన విచారణకు విజిలెన్స్ నిర్ణయం
- ఏసీబీ దర్యాప్తునకు సిఫారసు
- 11 నెలల తర్వాత ప్రభుత్వానికి ఫైల్
- 30 మంది అధికారులపై చర్యలకు సూచన
- కాంట్రాక్టర్ల నుంచి నిధుల రికవరీకి కూడా..
- సర్కార్ చర్యలపైనే అందరి దృష్టి



హైదరాబాద్, ఆగస్టు 4 : దాదాపు 11 నెలల నిరీక్షణకు తెరపడింది. కొండపోచమ్మసాగర్ నిర్మాణం, నీటి ఎత్తిపోతల విధానంలో అక్రమాలపై రాష్ట్ర విజిలెన్స్ కమిషన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారీగా ప్రజాధనం దుర్వినియోగమైందన్న ఫిర్యాదులపై లోతైన దర్యాప్తు అవసరమని తేల్చి చెప్పింది. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు కేసును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కాగా తదుపరి చర్యలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంలో, అలాగే రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోసే విధానంలో మార్పులు చేయడం వల్ల సుమారు రూ. 2,898 కోట్ల అక్రమాలు జరిగాయని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. అప్పటి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సారథ్యంలో అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, కొండపోచమ్మసాగర్ నిర్మాణాన్ని పరిశీలించారు. రిజర్వాయర్ బండ్‌ను ఏ మట్టితో నిర్మించారు, మట్టిని ఎక్కడి నుంచి తెచ్చారనే విషయాలను పరిశీలించి సాక్ష్యాధారాలను సేకరించారు. వీటన్నింటినీ క్రోడీకరించి, అందుకు బాధ్యులను కూడా గుర్తించి జాబితా తయారుచేశారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే పలు సిఫారసులతో కూడిన పూర్తిస్థాయి నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గతేడాది ఆగస్టులో విజిలెన్స్ కమిషన్‌కు పంపించింది.

### 11 నెలలుగా కమిషన్ వద్దే ఫైల్

విజిలెన్స్ విభాగం అధికారులు లోతుగా విచారణ చేసి, అన్ని సాంకేతిక అంశాలను పరిశీలించించి అక్రమాల నిగ్గుదేల్చారు. రూ. 2898 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయినట్టుగా వాస్తవాలను పొందుపర్చి రాష్ట్ర విజిలెన్స్ కమిషన్‌కు వీ అండ్ ఈ డీజీ కార్యాలయానికి పంపారు. సాంకేతికంగా.. విజిలెన్స్ కమిషన్ వాటిని పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేయాలి. అయితే కొండపోచమ్మసాగర్‌పై వచ్చిన దస్త్రాన్ని పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి విజిలెన్స్ కమిషన్‌కు సుమారు 11 నెలల కాలం పట్టడం గమనార్హం. ఎట్టకేలకు జూలై చివరి వారంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేసిన సిఫారసులనే యథాతథంగా పంపిస్తూ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందినట్టు విశ్వసనీయంగా అందిన సమాచారం.

### బాధ్యులుగా 30 మంది ఇంజనీర్లు, అధికారులు

కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ నిర్మాణం, అందులోకి నీటిని ఎత్తిపోసే విధానంలో మార్పువల్ల సుమారు రూ. 2898 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం కావడానికి బాధ్యులుగా సుమారు 30 మంది ఇంజనీర్లు, అధికారులను విజిలెన్స్ కమిషన్ గుర్తించి, వారిపై వివిధ రకాల చర్యలు తీసుకోవాలంటూ సిఫారసు చేసినట్టు సమాచారం. ఇలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ఇంజనీర్ల జాబితాలో.. ఏసీబీ దాడుల్లో పట్టుబడిన ఒకప్పటి ఈఎన్‌సీతోపాటు సాగునీటి సలహాదారుగా వ్యవహరిస్తున్న రిటైర్డు అధికారి సహా సుమారు 30 మంది ఇంజనీర్లు, అధికారులు ఉన్నట్టు తెలుస్తుంది.

### అధికారులు, ఇంజినీర్లు కుమ్మక్కై బిల్లుల తయారీ

కొండపోచమ్మసాగర్ నిర్మాణంలో పాలుపంచుకున్న కాంట్రాక్టు సంస్థల నుంచి భారీ మొత్తంలో రికవరీ చేయాలంటూకూడా విజిలెన్స్ కమిషన్ సిఫారసు చేసినట్టుగా సమాచారం. ఇందులో ఒక కాంట్రాక్టు సంస్థ నుంచి రూ. 60 కోట్లు, మరో కాంట్రాక్టు సంస్థ నుంచి రూ. 70 కోట్ల వరకు రికవరీ చేయాలంటూ సూచించినట్టు తెలుస్తుంది. రిజర్వాయర్ బండ్ నిర్మాణంలో వాడిన మట్టిని దూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చినట్టుగా కాంట్రాక్టు సంస్థలు, అధికారులు, ఇంజనీర్లు కలిసి బిల్లులు తయారు చేసినట్టుగా విజిలెన్స్ విభాగం గుర్తించింది. వాస్తవానికి బండ్ నిర్మాణానికి వాడిన మట్టిని అదే రిజర్వాయర్‌లో తవ్వి తీసినట్టుగా నిగ్గు తేల్చారు.

అందుకే కొందరు ముఖ్యమైన ఇంజనీర్లు, అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, దీనికంటే ముందుగా.. ఈ అక్రమాలు, అవినీతి కేసును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి అప్పగించి లోతుగా విచారణ చేయించాలనికూడా సిఫారసు చేసినట్టుగా తెలుస్తుంది. విజిలెన్స్ విభాగం సూచించిన అన్ని సిఫారసులను యథాతథంగా ప్రభుత్వానికి పంపించింది. ప్రభుత్వానికి చేరిన విజిలెన్స్ కమిషన్ నివేదిక, సిఫారసులను ప్రభుత్వం పరిశీలించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడమే మిగిలింది.



## ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

- 6న హైదరాబాద్ రవీంద్రభారతిలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ
- పెద్దపల్లిలో కరపత్రం ఆవిష్కరణ

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 4**

ప్రజాకవి, విప్లవ గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద వర్ధంతి సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. గద్దర్ ఆశయాలు, ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన సేవలు, సాహిత్య వారసత్వంపై ప్రముఖులు సభలో ప్రసంగించనున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, మేధావులు, గద్దర్ అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గద్దర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా చైతన్య మార్గాన్ని భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకుడు ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు శ్రీపతి రాజగోపాల్, గూళ్ల రాజు, కె.రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 04**

టేకులపల్లి :స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులా నగర్ లో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు ,వైద్య సిబ్బందికి శిక్షణా మరియు సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రస్తుత వర్షాకాలంలో ఎక్కువగా ప్రబలే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, విరేచనాలు, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు జాగ్రత్తలు మరియు ప్రజలకు అందించాల్సిన ఆరోగ్య సూచనలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లో జ్వర సర్వే, ఇంటింటి సందర్శనలు, దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, టీకాల కార్యక్రమాలు మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై కూడా సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామాలలో నీటి నిల్వలను తొలగించడానికి పాగింగ్ చేయడానికి సురక్షితమైన మంచినీటి సరఫరా కొరకు పైపుల లీకేజీలను తొలగించడానికి మరియు ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో పంచాయతీ సిబ్బంది సహకారం తీసుకొని ఈ సీజన్లో వచ్చే వ్యాధులను విజయవంతంగా ఎదుర్కోవాలని సూచించారు ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడం, సీజనల్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తరలించడం, ప్రతి గ్రామంలో ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వైద్యాధికారి సూచించారుఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్య,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి పున్నమయ్య సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నర్సంపేట 4వ వార్డులో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం..

- ప్రతి ఒక్కరి బాధ్యత అని కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి పిలుపు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 4 ప్రజా తీర్పు**

రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఉ వల్లబ్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గొంది సమ్మయ్య 5000 రూపాయలతో పర్యావరణ పరిరక్షణ కై వల్లబ్ నగర్ లోని హనుమాన్ దేవాలయం ప్రభుత్వ స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి మాట్లాడుతూ - పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని.. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వృక్షారోపణ కార్యక్రమాన్ని చేపట్టిన గొంది సమ్మయ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. మొక్కలు నాటడం ద్వారా స్కూల్ కి వచ్చే పిల్లలకు,ఆలయానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని,స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి అని అన్నారు.. - క్రమం తప్పకుండా నీరు పోసి,నాటిన మొక్కలు వృక్షాలుగా మారేంతవరకు వాటి బాధ్యత తీసుకుంటామని అని అన్నారు.. ఈ కార్యక్రమంలో వల్లబ్ నగర్ బొడ్రాయి అధ్యక్షులు గట్టి పాపయ్య,గ్రామ వైస్ ప్రెసిడెంట్ ముత్యాల సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ వార్డు ఉపాధ్యక్షులు ఎదరబోయిన రాజేందర్,చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీల తో ఉపాధి అవకాశాలు మెరుగు

- యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం.
- విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ, రుద్రంగి) ఆగస్టు 04**



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు. మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

### పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ.

ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్యేక చొరవతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షణ అందించి.. ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏటీసీ కేంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి అడ్లూరి..

- ప్రమాద సమయం నుంచి అంత్యక్రియల వరకు అండగా..
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇళ్లు..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 4.**



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు మరణించిన విషయం తెలిసినప్పటి నుంచి విద్యార్థుల అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు జగిత్యాల జిల్లా అధికారులను అప్రమత్తం చూస్తూ అడుగడుగునా బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్ కి చెందిన సుశాంత్ 4వ తరగతి, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కి చెందిన విష్ణు 5వ తరగతి విద్యార్థులు మల్యాల ఎస్సీ హాస్టల్ లో ఉంటూ వడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే.. విద్యార్థుల మృతి పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి చేతులు దులుపుకోలేదు.. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా తక్షణ సహాయం కింద ప్రభుత్వం తరఫున రూ. 25వేల నగదు సహాయం అందించడంతోపాటు మృతదేహాలను జగిత్యాల నుండి వారి ఇంటికి తరలించడానికి అవసరమైన అంబులెన్స్ ప్రభుత్వం ద్వారా ఇప్పించారు. అంతర్ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పటికీ అనుకూలం బాధిత కుటుంబాలను సహాయం అందించాలని అధికారులను అప్రమత్తం చేస్తు మంత్రి అడ్లూరి తీసుకున్న చర్యల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.



## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 4.**

జగిత్యాల పట్టణంలో 46వ వార్డులో గల ఉస్మాన్పూర్ అంగన్వాడి కేంద్రంలో కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ అనీష్ తేజ ఆధ్వర్యంలో ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ పుట్టిన గంటలోపు ముర్రుపాలు బిడ్డలకు అందించాలని ఈ పాలలో కొలెస్ట్రా మరియు వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుంది కాబట్టి పిల్లలకు మొట్టమొదటి టీకాగా ముర్రుపాలు పనిచేస్తాయని మరియు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పెట్టాలని ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వాలని రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులు పిల్లలు అందరితో కలిసి ర్యాలీని చేయడం జరిగింది అలాగే తొమ్మిది నెలలో నిండిన గర్భిణీల ఇండ్లకు డెలివరీ అయిన బాలింతలైన్లకు గృహ సందర్శన చేసి వారికి తగు జాగ్రత్తలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రిజ్వానా బేగం, షాహీన్ సుల్తానా తిరుమల గజాల జబీన్ సబిహా సుల్తానా శ్రీదేవి రజిత మాధవి తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## ఖానాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై విస్తృత సమీక్ష

- శాఖల సమన్వయంతో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులకు ఎంపీడీఓ వి. అద్వైత ఆదేశం

**నర్సంపేట రూరల్, ఖానాపూర్, ఆగస్టు 04, ప్రజా తీర్పు ప్రతినిధి:**



ఖానాపూర్ మండల రైతు వేదికలో ఎంపీడీఓ వి. అద్వైత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అధిక సంఖ్యలో హాజరై వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో ఏపీఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో వినియోగంలో ఉన్న ట్రాక్టర్ల పనితీరును సమీక్షించారు. గ్రామ సంఘాల (వీఓ) సమావేశాలకు సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను తప్పనిసరిగా ఆహ్వానించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులు మిషన్ భగీరథ రికార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా మనుబోతులగడ్డ, ఖానాపూర్ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. 16వ ఆర్థిక సంఘం నిధుల సద్వినియోగం, గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరుల (ఓఎస్ఆర్) పెంపు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) తుది గ్రామసభలను నిర్ణీత గడువులోగా నిర్వహించి తీర్మానాలను పూర్తి చేయాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పాకాల ప్రాజెక్టు నుంచి రెండు మోటార్ల ద్వారా తాగునీటిని విడుదల చేయాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేసి, సంబంధిత తీర్మాన ప్రతిని జిల్లా కలెక్టర్‌కు పంపించాలని నిర్ణయించారు. విద్యుత్ శాఖ అధికారులు లైన్‌మెన్‌లను సర్పంచులతో సమన్వయం చేస్తూ అవసరమైన లైన్ క్లియరెన్స్‌లను సకాలంలో ఇవ్వాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ శాఖ ఏఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రస్తుత స్థితిని వివరించి, లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వీబీగ్రామ్‌జీ కార్యక్రమం, పారిశుద్ధ్య నిర్వహణ, జలసిరి పనుల అమలుపై సంబంధిత అధికారులు సమావేశంలో వివరించి, గ్రామాల్లో పారిశుద్ధ్య ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీడీపీఓ అంగన్‌వాడీ కేంద్రాల్లో కొనసాగుతున్న పనుల పురోగతిని వివరించారు. బద్రూతండా సర్పంచ్ ప్రస్తావించిన గుడ్ల సరఫరా ఆలస్యంపై సంబంధిత సరఫరాదారుతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంఆర్వో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని సమీక్షించడంతో పాటు పౌర సరఫరాల శాఖకు సంబంధించిన అంశాలను సమావేశంలో చర్చించారు. ఎంఈఓ మండలంలోని విద్యా పరిస్థితిని వివరించి, పాఠశాలల్లో గుర్తించిన చిన్నపాటి మరమ్మతు పనులను ఏఏపీ పథకం ద్వారా త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆర్వో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీమతి వి. అద్వైత మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు





## పాల్గొన్న డిఎంహెచ్వో డాక్టర్ నరేందర్ రాథోడ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 4**

మంగళవారం మాతా శిశు కేంద్రము మంచిర్యాల లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈ వారంలో ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జిల్లా లోని అన్ని గ్రామపంచాయతీలు ఆరోగ్య కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను చేపట్టుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలియజేసినారు మంగళవారం మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి మరియు ఐసిడిఎస్ సిబ్బంది సిడిపివోలు లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు వాటి ప్రాముఖ్యత గురించి మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించడం జరిగినది ముఖ్యంగా తల్లిపాలే శిశువుకు తొలి టీకా తొలి ఆహారము తొలిప్రేమ ముఖ్యముగా రక్షణ పోషణ ఎదుగుదల అనుబంధం ఇవన్నీయు తల్లి పాలు ఇవ్వడం ఆరోగ్యకరమైన జీవితానికి నిదర్శనము తల్లిపాలు ఇవ్వడం పుట్టిన గంటలోపే తల్లి పాలు ప్రారంభించండి మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వండి ఆరు నెలల తర్వాత తగిన ఆహారంతో పాటు తల్లిపాలు ఇస్తూ ఉండాలి శిశువుకు అవసరమైనప్పుడల్లా పాలు ఇవ్వండి శిశువుకు బాటిల్ పాల పౌడర్ అలవాటు చేయకండి ప్రతి తల్లి బలంగా ఉండాలి ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండాలి వీటి ద్వారానే మన సమాజం అభివృద్ధి చెందుతుంది ఆరోగ్యకరమైన బిడ్డకు తల్లిపాలే ఉత్తమ బహుమతి కావున తల్లిపాలను తగించాలని తల్లిపాలు త్రాగించడం ద్వారా శిశువుకు పోషకారాన్ని అందించడం అదేవిధంగా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది జలుబు దగ్గు జ్వరము డయేరియా వంటి రోగాల నుండి రక్షిస్తుంది బుద్ధి శారీరక ఎదుగుదల తోడ్పడతాయి శిశువు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తల్లిపాలు పునాది వేస్తుంది అదేవిధంగా తల్లికి కూడా వీటి ద్వారా ప్రయోజనాలు కలుగుతవి ప్రసవాంతరము కలగా కోల్పోవడానికి రక్తహీనత తగ్గుతుంది తల్లికి శిశువుకు మధ్య అనుబంధం పెరుగుతుంది తల్లికి శిశువుకు మధ్య ప్రేమ అనుబంధం బలపడుతుంది రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్లు రాకుండా ఉపయోగపడతాయి కావున జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ ఎన్జీవోల సహకారంతో ఈ కార్యక్రమాలను చేపట్టుతున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ శ్రీధర్,డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ స్నృన,డాక్టర్ సతీష్, సిడిపిఓలు అంగన్వాడీ కార్యకర్తలు లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల అధ్యక్షులు వెంకటేశ్వర్లు సెక్రెటరీ శ్రీనివాస్, ఏ, వెంకటేశ్వరరావు రెడ్ క్రాస్ సొసైటీ మధుసూదన్ రెడ్డి, మరియు వారి సభ్యులు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సిహెచ్ఓలు పుట్ట సత్తయ్య,నామ్దేవ్ మరియు అల్లాడి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ మరియు వైద్య సిబ్బంది ద్వారా అవగాహన కలిగించడం జరిగినాయి ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు పైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నవజాత శిశువు కేంద్రమును సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది హెల్ప్ డెస్క్ ద్వారా సత్వర సమస్యల పరిష్కారము చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని నర్సింగ్ అధికారులు వైద్య సిబ్బంది వైద్య విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు బాలింతలకు గర్భవతులకు తల్లులకు అరటి పండ్లు బ్రెడ్ ను పంపిణీ చేసిన లెన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల పాల్గొన్నారు



## హలో బిసి... ఛలో బెంగళూరు... వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

- వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో పాల్గొన్న డాక్టర్ పి గోపాల్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట రూరల్, ఆగస్టు 04, ప్రజా తీర్పు ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగుళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు బీసీ నాయకులు పాల్గొని ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. బీసీ కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచి బీసీలకు 50% చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బొనగాని రవీందర్, గాదె భద్రయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, బీసీ నాయకులు ఒడిసెల శ్రీనివాస్, గుంటుక రాజ్ కుమార్, కందికొండ సురేష్, అక్కపెల్లి కిషోర్ వినోద్ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## సదాశివ మొబైల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ నిరసన

- అసోసియేషన్ నియమాలకు విరుద్ధంగా షాపులు ప్రారంభిస్తే సహించం.
- షాప్ కు షాపు మధ్య 300 మీటర్ల దూరం తప్పనిసరిగా ఉండాలి.

**బోడుప్పల్ సర్కిల్ ,ఆగస్టు 04. ( ప్రజాతీర్పు)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో సదాశివ మొబైల్ ఓనర్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బదామి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో బోడుప్పల్, పీర్జాదిగూడ పరిసర ప్రాంతాల మొబైల్ షాప్ యజమానులు నియమ నిబంధనలను పాటించకుండా మొబైల్ షాపులు స్థాపిస్తే వ్యతిరేకిస్తామని మొబైల్ షాప్ నుంచి మొబైల్ షాప్ దూరము సుమారుగా 300 మీటర్లు ఉండవలెనని అలాంటి ఉల్లంఘన జరుగుతే అసోసియేషన్ తరపున చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా షాపులు స్థాపించుకోవచ్చు కానీ షాప్ కి షాప్ కిమధ్య తప్పకుండా దూరాన్ని పాటించాలని పాటించకపోవడం వల్ల దుకాణదారుడు వ్యాపారము జరగక నష్టపోవడం ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయని దీన్ని మేము అమలు చేస్తున్నామని మేడిపల్లి విజయ సేల్స్ దగ్గర ఒక నూతన మొబైల్ షాప్ యజమాని మున్సిపల్ అనుమతులు లేకుండా కంటైనర్ ఏర్పాటు చేయడం, అంతకుముందే అక్కడ మొబైల్ షాప్ అతి దగ్గరలో ఉండడంతో అసోసియేషన్ అభ్యంతరం తెలిపిందని, మా విజ్ఞాపనను అతను వినకుండా అనడంతో మా యూనియన్ సభ్యులందరం నిరసన తెలుపుతూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా నడుస్తున్న యూనియన్ ధిక్కరించి కొత్తగా మొబైల్ షాప్ లో స్థాపించడానికి వీల్లేదని, యూనియన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎవరైనా కొత్తగా షాపులు ప్రారంభించవచ్చు కానీ ఇతర మొబైల్ షాప్ నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా కఠినమైన నియమ నిబంధనలు పాటించాలని లక్ష్మీకాంత్ తెలిపారు. అసోసియేషన్ నియమాలకు విరుద్ధంగా షాపులు ప్రారంభిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవి, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, అడ్వైజర్ శ్రీధర్,ఏరియా ఇంచార్జి శ్రీను ఇందులో వివిధ మొబైల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 4**



మంచిర్యాల జిల్లా జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలలో వేగం పెంచి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల బి 1 క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలో సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి దాదాపు 95 శాతం చెల్లింపులు చేయడం జరిగిందని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణ పనులు సుమారు 50 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కబరస్థాన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నుండి శ్రీనివాస గార్డెన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు రాత్రి వేళలలో మెరుగైన రవాణా, భద్రతా సౌకర్యాలు కల్పించే విధంగా లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సి.సి. రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ, నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖల అధికారులతో ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుత్తేదారులకు కేటాయించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించి, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేస్తూ, సమస్యలను నిబంధనల మేరకు పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి సకాలంలో పరిష్కారం చూపేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## టేకులపల్లిలో అత్యధిక వర్షపాతం 124.6 MM

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 04**

టేకులపల్లి:భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో సోమవారం 04.08.2026న భారీ వర్షం కురిసింది. గత 24 గంటల్లో 124.6 వీవీ వర్షపాతం నమోదై జిల్లాలోనే అత్యధికంగా నమోదైంది. ఈ రికార్డుపై సందేహాలు రావడంతో సి పి ఓ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం నుండి ఝా ఉదయ భాస్కర్ స్వయంగా మండలానికి వచ్చి పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయంలోని మాన్యువల్ రైన్‌గేజ్, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌లి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిశీలన అనంతరం నమోదైన 124.6 వీవీ వర్షపాతం వాస్తవమేననిలి ఝా గారు నిర్ధారించారు. వర్షపాతం నమోదులో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, ఝాబొలో టెక్నికల్ ఇష్యూస్ లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వీరభద్రం, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, మండల గణాంక అధికారి ఎస్.కె. ఫిరోజ్, ఝాబొ ఫీల్డ్ అసిస్టెంట్ రూప్‌సింగ్ పాల్గొన్నారు.



## పొంగిపొర్లుతున్న నల్లవాగు మత్తడి

**నిజాంసాగర్ , ఆగస్టు 04( ప్రజా తీర్పు)**

నిన్న కురిసిన భారీ వర్షాల ప్రభావంతో నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి శివారులోని నల్లవాగు మత్తడి ఉధృతంగా పొంగిపొర్లుతోంది. పాలనురగలతో జాలువారుతున్న నీరు మంజీరా నదిలోకి పరవళ్లు తొక్కుతూ ఆ ప్రాంతానికి జలకళను తీసుకొచ్చింది. జాతీయ రహదారి పక్కనే మత్తడి ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు అక్కడ ఆగి వరద అందాలను వీక్షిస్తూ ఫోటోలు, సెల్ఫీలు దిగుతున్నారు. అయితే వరద ప్రవాహానికి అత్యంత సమీపంలోకి వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.




## ప్రతి ఎకరాకు సీతారామ జలాలు అందించాలి: షాబీర్ పాషా

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు, భద్రాద్రి కొత్తగూడెం ) ఆగస్టు 4**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరాకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని తాటిపల్లి రిసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 7.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం కేవలం 2.40 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందన్నారు. వంద కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు నిర్మించినప్పటికీ జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందకపోవడం విచారకరమన్నారు. సీతారామ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిని విస్తరించి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిల్ ధరలను అదుపులో ఉంచాలని, రైతులకు పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాల మార్పులను ఉపసంహరించుకోవాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 73 వేల ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఆగస్టు 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలు, గ్రామాల్లో యాత్రలు చేపడతామని వెల్లడించారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రలకు ప్రజలంతా సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, వి. పూర్ణచందర్‌రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ల వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్.కె. ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా తీర్పు)**



పెద్దపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారి (ఏటీఓ)గా విధులు నిర్వహిస్తున్న కె. రమేష్‌కు ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో కె. రమేష్ జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ట్రెజరీ కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల పారదర్శక నిర్వహణ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు తెలిపారు.



## రైతు సంఘం మండల అధ్యక్ష్య ,కార్యదర్శులుగా ఉపేందర్ రెడ్డి, రాజారావు లు ఎన్నిక

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి)ఆగస్టు 4**

గార్ల: తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బొబ్బ ఉపేందర్ రెడ్డి, గడ్డిపాటి రాజారావులను గార్లలో జరిగిన 9వమండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న తెలిపారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా గుండెటి వీరభద్రం,దారావత్ బుజ్జి, సహాయ కార్యదర్శి లు గా చింత ఎల్లయ్య, చింత బాబు లతో పాటు కమిటీ సభ్యులుగా బడిశా లక్ష్మి,కందునూరి మహేశ్వరావు,గుండా వెంకటరెడ్డి, వై. రామారావు,వి. వీరభద్రం,బి. శ్రీను,పి. బుజ్జి లను ఏకగ్రీవశీగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలోమద్దతు అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని, రైతులకు ప్రకటించిన సమగ్ర రుణమాఫీని వెంటనే అమలు చేసి,చిన్న, సన్నకారు రైతులకు ఎరువులు, పురుగు మందులు ఉచితంగా లేదా సబ్సిడీపై సరఫరా చేయాలని, మండలాని కి చుక్క నీరు అందించకుండా నిర్మాణం చేపడుతున్న మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ జీవో ను వెంటనే రద్దు చేయాలని తదితర తీర్మానాలు చేశారు.



## మల్కాజిగిరి మహంకాళి జాతరకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ను ఆహ్వానించిన జగదీశ్ గౌడ్

**(వినోద్, మల్కాజిగిరి, ప్రజా తీర్పు ప్రతినిధి) ఆగష్టు 04**

మంగళవారం మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి రామారావు ని మర్యాద పూర్వకంగా కలిసిన మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ మల్కాజిగిరిలో 10 వ తేదీన జరగబోయే మహంకాళి జాతర ఫలారం బండి ఊరేగింపు కు ముఖ్య అతిథిగా ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి రామారావు ని విచ్చేయాలని ఆహ్వానించడం జరిగింది. జగదీష్ గౌడ్ మిత్రుడు నల్లవెల్లి కార్తీక్ ను కె టి ఆర్ చేతుల మీదుగా బి ఆర్ ఎస్ పార్టీ లో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అరుణ్ తేజ,నవీన్,కార్తీక్ పాల్గొన్నారు.



## అగ్గిమల్ల అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 04**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల అంగన్‌వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. అంగన్వాడి సూపర్వైజర్ జానకి మరియు జిపిఓ కిషన్ .గ్రామ సర్పంచ్ కంకణాల వసంత. లక్ష్మణ్ మాట్లాడుతూ బిడ్డల శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో కీలకమని, ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే పట్టాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ జానకి తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహార లోప నివారణ మార్గాలను, ఆరోగ్యం పట్ల వహించాల్సిన జాగ్రత్తలను తీసుకోవాలని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ. లక్ష్మి తల్లులు పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 03**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత అమ్మ విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయానికి చేరుకున్న మాజీ మంత్రి దంపతులకు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి,వేదాశీర్వచనం అందించారు.అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఆ కనకదుర్గమ్మ దివ్య దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు





- పార్టీలకు అతీతంగా సేవలు..ప్రజాభిమానమే రమేష్ బలం.
- శివాలయంలో ప్రత్యేక పూజలు.. గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్, అన్నదానం

**జమ్మికుంట ఆగస్టు 04 (ప్రజాతీర్పు )**

కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలో అభిమానులు, నాయకులు, స్థానిక ప్రజలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా స్థానిక శ్రీ శివాలయంలో పింగిలి రమేష్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు, పేదలకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద అభిమానులు, నాయకులు, స్థానిక ప్రజల సమక్షంలో పింగిలి రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...పింగిలి రమేష్ కేవలం ఒక రాజకీయ నాయకుడే కాకుండా, "మనసున్న నాయకుడు" అని ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు కొనియాడారు. ప్రజాసేవే పరమావధిగా భావించే రమేష్, ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటారని కొనియాడారు.రాజకీయాలకు అతీతంగా, ఏ పార్టీ అని చూడకుండా, ఆపదలో ఉండి తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆదుకునే దయామయుడు పింగిలి రమేష్ అని పలువురు గుర్తుచేసుకున్నారు. ఆయన చేసే నిరంతర సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఆయన ఇలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. పింగిలి రమేష్ కు ఆయురారోగ్యాలు, నిండు నూరేళ్ల ఆనందాలు కలగాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు జె.కె., కుమార్, శ్రీకాంత్, రమేష్, మహేష్‌లతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పింగిలి రమేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు.



## ఆగస్టు 10 నా క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో జైలు భరో జయప్రదం చేయండి సిఐటియు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 04**

టేకులపల్లి : ముత్యాలం పాడు ఎక్స్ రోడ్ సులానగర్ పీహెచ్సీ లో సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం మజహరి (విజయ) అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అబ్దుల్ నబీ , మండల కన్వీనర్ హైమావతి లు పాల్గొని మాట్లాడుతూ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన విత్తన చట్టం, నూతన విద్యుత్ చట్టం, విబిజిరామ్ జీ చట్టం లనురద్దుచేయాలనిడిమాండ్.చేశారు .నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు 10న జైలు భరో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినందున ఢిల్లీ లో రైతాంగం ఏడాది పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ పోరాటానికి తలొగ్గి నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పి ఆ చట్టాలను రద్దు చేసిందని, అలాగే జెన్జీ, కాక్రోచ్ జనతా పార్టీ, యువత నీట్ పేపర్ లీకు కు వ్యతిరేకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంలో పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మిలిటరీ బలగాలు ను ప్రయోగించిహింసాత్మక ఘటనకొనసాగించిందని అయినా సరే విద్యార్థులు, యువత వెనుతిరుగకుండామరింతఉత్సాహంగా పోరాటాన్ని కొనసాగించారని ఆ పోరాటానికి తలగ్గిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి ఓడిపోయి విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయించిందని భవిష్యత్తులో కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసి 29 చట్టాలు పునరుద్ధరించే వరకు పోరాటం చేస్తామని ఈ పోరాటానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తలగ్గి 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఇది తధ్యమని వారు జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో బాడవత్ విజయ, గొప్ప నిర్మల,వాంకుడోత్ లక్ష్మి, గుంటి చైతన్య, సీతా దేవి, రజియా,లక్ష్మి, దొడ్డ సుగుణ,శ్రీలత, వెంకట రమణ పునెం శిరోమణి,రాజేశ్వరి, అరుణ ,మంగ,సులోచన,మంగ,విజయలక్ష్మి, తార తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో పనులను పరిశీలించిన - పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 4 ప్రజా తీర్పు**



నర్సంపేట వరంగల్ రోడ్డులోని స్మశాన వాటికలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా స్మశాన వాటికలో పేరుకపోయినటువంటి చెట్లను డోజరుతో తొలగిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డు జవాన్ మాదాసి భరత్, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు..




## సర్పంచ్ జాడి లక్ష్మికి హరీష్ గౌడ్ క్షమాపణ చెప్పాలి

### తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 4**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని,జోగాపూర్ మైలారం బీటీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ,కార్యక్రమంలో ప్రోటోకాల్‌ను పాటించకుండా గొల్లపల్లి గ్రామ దళిత మహిళా సర్పంచ్ జాడి లక్ష్మిని అవమానించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలాలి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి గోమాస రాజం, జాడి రాంచందర్, గొల్లపల్లి సర్పంచ్ జాడి లక్ష్మి, మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు చదువుల వెంకటరమణ మాట్లాడారు. ఇటీవల ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్న జోగాపూర్ మైలారం బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి గొల్లపల్లి సర్పంచ్ జాడి లక్ష్మిని,ఆహ్వానించినప్పటికీఆమె చేత కొబ్బరికాయ కొట్టించి పనులు ప్రారంభించకుండా, ఎన్నికల్లో ఓటమి చెందిన దుర్గం ప్రసాద్‌తో ప్రారంభోత్సవం నిర్వహించడం దళిత మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడమేనని ఆరోపించారు. గ్రామ సర్పంచ్‌కు ప్రోటోకాల్ ప్రకారం ఇవ్వాల్సిన గౌరవాన్ని ఉద్దేశపూర్వకంగా నిరాకరించారని విమర్శించారు. ఈ విషయాన్ని సర్పంచ్ జాడి లక్ష్మి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని, దళిత మహిళా సర్పంచ్ అవమానానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం విచారకరమని పేర్కొన్నారు. హరీష్ గౌడ్ వెంటనే సర్పంచ్ జాడి లక్ష్మికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆయన నివాసాన్ని ముట్టడించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే ఎమ్మెల్యే పేరు చెప్పి మండలంలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న డబ్బుల వసూళ్ల వ్యవహారంపై కూడా పూర్తి వివరాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో నేతకాని సంక్షేమ సంఘం నాయకులు జాడి నారాయణ, బెడ్డల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి స్వదేశీ టర్బో జెట్ ఇంజిన్.. డీఆర్డీవో డిజైన్‌తో హైదరాబాదీ కంపెనీ తయారీ

రక్షణ రంగంలో భారత్ మరో చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. క్షిపణులు, మానవరహిత వైమానిక వాహనాల (యూఏవీ) ఇంజిన్ తయారీలో భారత్ స్వావలంబనకు కీలక ముందడుగు పడింది. స్వదేశీ పరిజ్ఞానంతో 350 కిలోల థ్రస్ట్-క్లాస్ ఎక్స్‌పెండబుల్ టర్బోజెట్ ఇంజిన్‌ను పరిశోధకులు విజయవంతంగా అభివృద్ధి చేశారు. బెంగళూరులోని డీఆర్డీవోకు అనుబంధంగా పనిచేస్తున్న 'గ్యాస్ టర్బైన్ రిసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్' (జీటీఆర్ఈ) ఈ ఇంజిన్‌ను డిజైన్ చేయగా, హైదరాబాద్‌కు చెందిన 'ఆజాద్ ఇంజినీరింగ్' సంస్థ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌గా దీనిని నిర్మించి, అసెంబుల్ చేసింది.

# ఈ నెల 6 నుండి 14వరకు కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ పోరు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్

**(పగడాల.రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) ఆగస్టు 4**



గార్ల మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ప్రచార యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కట్టేబోయిన మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బిజెపి పాలనలో దేశం మన పెన్నడూ లేని విధంగా నిరుద్యోగిత పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి సామాన్యుడికి పెను భారమైందని, మోదీ కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కేవలం గుప్పెడు మంది చేతిలో కేంద్రీకృతమై, చదిక శాతం ప్రజల దగ్గర కేవలం కొద్ది సంపద మాత్రమే ఉండడంతో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయి ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం కావడశీ, విదేశి మార్గ ద్రవ్య నిల్వలు పడిపోతున్న ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతున్నామని గొప్పలు చెప్పుకోవడం మోడీకి ఆనవాయితీగా మారిందని విమర్శించారు. లక్షలాది మంది రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసిన కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ పరిష్కారం కాలేదని, పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, సంఘటిత రంగ కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలు, నిరసనలు, ఆందోళనలతోనే నియంతత్వ విధానాల అవలంబిస్తున్నా మోదీ ప్రభుత్వ మెడలు వంచడానికి ఈనెల 6 నుండి 14 వరకు జరిగే దేశవ్యాప్త ప్రచార జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,ధూపాటి జనార్ధన్, దారవత్ వీరన్న, మేదరమెట్ల గిరిప్రసాద్, భూక్య హరినాయక్,కోటేశ్వరి, లావుడ్య భీముడు,మాగం లోకేష్, ఇరుగు వెంకటేష్, కృష్ణయ్య,రాంబాబు, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.





# మంథనిలో నేడు గంగమ్మ తల్లి బోనాల జాతర

**మంథని, ఆగస్టు-04 (ప్రజాతీర్పు)**

గంగపుత్రుల కులదైవమైన గంగమ్మ తల్లి బోనాల జాతరను మంథని గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో నేడు బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు గంగపుత్ర బోనాల జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మునిసిపల్ పరిధిలోని బోయినిపేట నాగులమ్మ గుడి వద్ద నుంచి బోనాల జాతర ప్రారంభమై గోదావరి నది తీరం వరకు వైభవంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా గంగపుత్ర బోనాల జాతర నిర్వహణ కమిటీ సభ్యులు గంధం వెంకటస్వామి, అంబటి సతీష్, అంకరి శివమురళి, అంబటి శ్రీనివాస్, బోయిని నారాయణతో పాటు ఇతర సభ్యులు మాట్లాడుతూ, ఈ జాతరకు అతిరథ మహారథులు, మంథని నియోజకవర్గానికి చెందిన గంగపుత్ర కులబాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. గంగమ్మ తల్లి బోనాల జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని గంగపుత్ర (బెస్త) సంఘం మంథని పిలుపునిచ్చింది.

# మంథని పిఏసిఎస్ చైర్మన్ పదవి మిటుకు రామ్మూర్తి ని వరించేనా !

**మంథని, ఆగస్టు-04 (ప్రజాతీర్పు)**



మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ పదవి భర్తీపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఇటీవల మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మిటుకు రామ్మూర్తి కి పిఏసిఎస్ చైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మిటుకు రామ్మూర్తి కుటుంబం మాజీ ప్రధాని పివి నరసింహారావు కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయంగా పనిచేస్తూ వస్తోంది. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు, ప్రస్తుత మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నాయకత్వంలో కూడా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. మిటుకు రామ్మూర్తి ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన నాయకుడని, మంథని నియోజకవర్గంలో ఆ వర్గం కాంగ్రెస్ పార్టీకి బలమైన అండగా నిలుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు తగిన నామినేటెడ్ పదవులు దక్కలేదనే నిరాశకు లోనవుతున్నారు. ఈసారి పిఏసిఎస్ చైర్మన్ పదవిని మిటుకు రామ్మూర్తి కి కేటాయించడం ద్వారా ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్లవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పిఏసిఎస్ చైర్మన్ పదవికి మిటుకు రామ్మూర్తి సరైన ఎంపిక అవుతారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆశాభావంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయంగా పనిచేసిన మిటుకు రామ్మూర్తి కి గుర్తింపు దక్కాలని, ముఖ్యంగా ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి ఈసారి అవకాశం కల్పించాలని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కోరుతున్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి


**రామడుగు, ఆగస్టు 04 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని రామడుగు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రాజేశ్వరి అన్నారు. మండలంలోని షానగర్ గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం అవసరమని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామస్తులతో చర్చించి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామసభలో సర్పంచ్ గునుకొండ శైలజ, మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, ఉపసర్పంచ్ చిరుత అంజయ్య, వార్డు సభ్యులు పర్లపెల్లి పుష్పలత, సైన్ల స్వప్న, ఏంటి శంకర్, కొత్త రమ్యకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, ఏఈఓ అర్చనతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొల్లపెల్లి మండల కేంద్రం లో వీధి కుక్కల బీబత్సవం.కుక్కల దాడిలో కోళ్లు మృతి

- గ్రామ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం చేయాలి
- బీజేపీ కార్యకర్త సరసాని అనిల్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 04**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో రోజు రోజు కి వీధి కుక్కలబెడద ఎక్కువ అవుతుంది చేతులు కాలాక ఆకులు పడితే లాభం లేదు దాడి చేసిన తర్వాత సానుభూతి చూపించాల్సిన అవసరం లేదు గ్రామంలో వీధి కుక్కల గుంపు దాడిలో పలు కోళ్లు మృతి చెందాయి. రేపటి రోజున చిన్న పిల్లలు బయటకి రావాలన్న. పెద్దవాళ్లు ఏదైనా పని మీద వెళ్లాలన్న భయపడే పరిస్థితి నెలకొంది. ఈ మధ్య కాలం లో చూస్తున్నాం కొన్ని ఘటనలు.కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోతున్న వాళ్ళని.అలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.కుక్కల గుంపు ఒక్కసారిగా విరుచుకుపడింది.

ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. కుక్కలు గుంపులుగా తిరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కూడా కోరుతున్నాను.దయచేసి అధికారులు స్పందించి చర్యలు తీసుకొని వీధి కుక్కల భారీ నుండి గ్రామాన్ని రక్షించండి

# ఉపాధి అవకాశాలు మెరుగు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 04**



యువతకు ఆధునిక పటీసీ కేంద్రానికి భూమి పూజ, అలాగే రూ.40 23 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతె మెట్రో న్యూస్ రాజన్న సిరిసిల్ల రుద్రంగి, ఆగష్టు -04 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ ఇ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఐద్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్ విధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతె తో కలిసి - శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి: మాట్లాడుతు... ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రజల ఏ రేవంల్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని. కొనియాడు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి పెన్నర్లకు సంబంధించిన కీలక

**వెల్లడించారు. తెలంగాణలో రూ**

4000 వేల కోట్లతో 65 అధ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపాడు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని. రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉండని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్డు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి అలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రురంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సులో, శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు మర్రిపల్లి రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోళాల ఓల _ 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు. పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రనా" తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్వేద కొరమతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అర్హతు న్నాయని వివరించారు. ప్రస్తుత మార్కెట్ డిమాంఒ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. పాఇ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షల అందించి.. ఉపాధి అవకాశాలు స్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువ అది యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏపీ ఉంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్టీఓ కే. ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈర దర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తన ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గిడి కాయణ తదితరులు పాల్గొన్నారు.



# బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**రామడుగు, ఆగస్టు 04 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ స్కూల్‌లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ముందస్తు బోనాల వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో స్కూల్ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించింది. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు బోనం ఎత్తుకుని, విద్యార్థులు పోతురాజుల వేషధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రామడుగు ప్రధాన వీధుల గుండా సంప్రదాయ డప్పు చప్పుళ్ల మధ్య భారీ ర్యాలీ నిర్వహించి గ్రామ పోచమ్మ దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక విలువలు పెంపొందించే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ సంధ్యారాణి మాట్లాడుతూ, విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల బాధ్యతేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# వ్యూహాత్మక ఖనిజంగా బంగారం!

## హోదా ఇవ్వాలంటూ కేంద్రానికి డబ్ల్యూజీసీ సూచన

బంగారాన్ని వ్యూహాత్మక ఖనిజంగా వర్గీకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) సూచించింది. దేశీయంగా మైనింగ్‌ను ఉత్సాహపర్చేందుకు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకొనేందుకు ఇది అవసరమని పేర్కొన్నది. గోల్డ్ మైనింగ్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా కేంద్రం నుంచే అనుమతులు వచ్చేలా.. అదికూడా సింగిల్ విండో క్లియరెన్స్ మెకానిజమ్‌ను తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని గనుల మంత్రిత్వ శాఖతో జరిగిన చర్చల్లో డబ్ల్యూజీసీ ఇండియా ప్రాంతీయ సీఈవో సచిన్ జైన్ అన్నారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఆయన పీటీఐకి తెలియజేశారు. కాగా, ఏడాదిపాటు బంగారాన్ని దేశ ప్రజలు కొనవద్దని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆమధ్య పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇది.. దేశంలోకి వచ్చే పసిడి దిగుమతుల్ని తగ్గించడానికేనని ప్రభుత్వం చెప్పుకొచ్చిన సంగతీ విదితమే. దేశీయ దిగుమతుల్లో ఇంధనం తర్వాత వాటా పుత్తడిదే మరి. గల్ఫ్ వార్ కారణంగా పెరుగుతున్న ముడి చమురు ధరల దృష్ట్యా.. ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి డాలర్లను అధికంగా చెల్లించాల్సి వస్తుండటంతో.. తగ్గే బంగారం దిగుమతులతో ఆ మిగిలిన డాలర్లను అందుకు ఉపయోగించుకోవచ్చన్నది సర్కార్ యోచన. అయితే దేశంలోనే బంగారం తవ్వకాలు పెరిగితే.. ఈ సమస్య ఉండదని డబ్ల్యూజీసీ అంటున్నది.

# అప్రకటిత కోతలతో రైతులకు ఇబ్బందులు

**హుస్నాబాద్ ఆగస్టు 04 రవీందర్ ప్రజా తీర్పు**



అప్రకటిత కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల సమయంలో 24 గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ రంగానికి 10 గంటల కరెంటు అందులో అప్రకటిత కరెంటు కోతలతో రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ 3 సంవత్సరాల క్రితం ఎన్నికల మేనిఫెస్టోలో 24 గంటల ఉచిత నాణ్యమైన కరెంటు రైతులకు అందిస్తామని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. 3 సంవత్సరాలలో ఎన్నడు 24 గంటల కరెంటు ఇవ్వలేక పోగా గడిచిన యాసంగిలో కూడ 18 గంటలు మాత్రమే కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు.కానీ ప్రస్తుతం వర్షాలు లేక వ్యవసాయ బావులలో 3 నుంచి 8 గంటలు మాత్రమే నీరు వెళ్లే పరిస్థితిలు ఉన్నాయి కాబట్టి పొలాలు దున్నే సమయంలో బోర్ల కింద వ్యవసాయం చేసే రైతులకు కరెంటు ఖచ్చితంగా 18 గంటల కరెంట్ అవసరం ఉంటుందన్నారు.వర్షాలు ఎక్కువగా కురియనప్పుడు కరెంటు డిమాండ్ పెద్దగా రైతులకు అవసరం ఉండదు. ప్రస్తుతం పంటల సాగు మొక్కజొన్న, పత్తి ,వరి, కంది చాలా మటుకు 50 శాతం సేద్యం తగ్గిన పరిస్థితి ఉన్నది . ఎక్కువగా కరెంటు డిమాండ్ లేకున్నా రైతులకు 18 గంటలు కరెంటు ఇవ్వకుండా అరిగోస పెట్టడాన్ని ఖండించారు. కాంగ్రెస్ రైతులకు మేము 24 గంటల కరెంటు ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేకపోతున్నామని పత్రికాముఖంగా సీఎం రేవంత్ రెడ్డి తెలపాలని ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి కరెంటు అప్రకటిత కోతలతో రైతులను ఇబ్బంది పెడితే అఖిలపక్ష పార్టీలు రైతులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి బీలు నాయక్, పార్టీ మాజీ అధికార ప్రతినిధి ఐలెని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీజేపీ నాయకుడు బత్తుల శంకర్ బాబు బీఆర్ఎస్ నాయకుడు చిత్తారి శ్రీనివాస్, మారేపల్లి సుధాకర్, బొజ్జ హరీష్, విజయ భాస్కర్, వరియోగుల అనంతస్వామి, మొగిలిపాక శ్రీనివాస్, యాస శ్రీనివాస్, తిరుపతి నాయక్, ఇరుగు రమేష్ రైతులు రాఘవరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు ఘన స్వాగతం

విజేతలకు ఘన స్వాగతం కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి పతకాల పంట పండించి మంగళవారం ఢిల్లీకి చేరుకున్న భారత క్రీడాకారులకు దేశ రాజధానిలో ఘనస్వాగతం లభించింది. కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి పతకాల పంట పండించి మంగళవారం ఢిల్లీకి చేరుకున్న భారత క్రీడాకారులకు దేశ రాజధానిలో ఘనస్వాగతం లభించింది. ఏడు పసిడి పతకాలు గెలిచిన బాక్సర్లతో పాటు జూడోలో భారత్‌కు చరిత్రాత్మక స్వర్ణాన్ని అందించిన అస్మితకు ఎయిర్‌పోర్ట్‌లో వందలాది అభిమానులు స్వాగతం పలికారు. మెడలో పూలమాలలతో పాటు రూ. 50 నోట్లతో తయారుచేసిన దండ వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అస్మిత స్పందిస్తూ.. 'జూడోలో దేశానికి గోల్డ్ మెడల్ అందించాలనేది నా కల. గ్లాస్గోకు వెళ్లినప్పుడూ అదే నా మనసులో ఉండేది. భారత్‌కు వెళ్తే స్వర్ణంతోనే వెళ్లాలి అనుకునేదాన్ని' అని తెలిపింది.



# స్పిన్‌తో కుస్తీ

## రాహుల్, జైస్వాల్ ప్రత్యేక శ్రద్ధ లంక చేరుకున్న టీమిండియా

శ్రీలంక పర్యటనకు బయల్దేరేముందు భారత టెస్టు ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ స్పిన్‌తో కుస్తీలు పట్టారు. ఆది, సోమవారాల్లో ఈ ఇద్దరూ ముంబై బాంద్రాలోని ఓ స్పోర్ట్స్ సెంటర్‌లో స్పిన్‌ను మెరుగ్గా ఆడేందుకు తీవ్రంగా శ్రమించారు. లంకతో సిరీస్‌కు జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన ముంబై స్పిన్నర్ తనుష్ కొటియాన్‌తో పాటు మరికొంతమంది లోకల్ స్పిన్నర్లతో ఓపెనింగ్ ద్వయం నెట్స్‌లో చెమటోడ్చింది. గతంలో స్పిన్‌ను అలవోకగా ఎదుర్కొనే భారత బ్యాటర్లు.. గడిచిన రెండేండ్లుగా స్వదేశంలో ప్రత్యర్థుల స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిల్లాడుతూ తీవ్ర విమర్శల పాలవుతున్న విషయం తెలిసిందే. రాబోయే లంక సిరీస్ సైతం టీమిండియాకు కఠిన సవాలే. ఆ జట్టులో ప్రభాత్ జయసూర్య తన స్పిన్ మాయాజాలంతో ముప్పుతిప్పలు పెట్టగల సమర్థుడు. దీంతో భారత ఓపెనర్లు అతడిని నిలువరించేందుకు ప్రత్యేకంగా స్పిన్‌పైనే ఫోకస్ పెట్టారు.



### నెట్ బౌలర్లుగా నలుగురు స్పిన్నర్లు..

లంకతో సిరీస్‌లో స్పిన్‌ను మెరుగ్గా ఎదుర్కొనేందుకు గాను బీసీసీఐ.. జట్టుతో పాటు నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లను ఎంపికచేసింది. కొటియాన్ (ఆఫ్ స్పిన్), విప్రాజ్ నిగమ్ (లెగ్ స్పిన్), శివాంగ్ కుమార్ (లెఫ్టార్మ్ రిస్ట్ స్పిన్), హర్ష్ దూబే (లెఫ్టార్మ్ ఆర్థోడాక్స్).. నెట్స్‌లో గిల్ సేనకు పరీక్ష పెట్టనున్నారు. ఇప్పటికే జట్టులో రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, మానవ్ సుతార్, సారాంశ్ జైన్ ఉండగా ఈ నలుగురినీ నెట్ బౌలర్లుగా పంపించడం గమనార్హం. ఇదిలాఉండగా మంగళవారం సాయంత్రం భారత జట్టు కొలంబోలో దిగింది. లంకతో టెస్టు సిరీస్ ఈనెల 15 నుంచి మొదలుకానుంది.



## అందం, అభినయం ఇచ్చిన దేవుడు మాట ఇవ్వలేదు.. ఒక్కో పాత్రకు ప్రాణం పోసింది..

శంభో శివ శంభో సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే అభినయకు మాటలు రావు.. చెవులు వినబడవు. అయినప్పటికీ ప్రతి పాత్రకు ప్రాణం పోసింది. అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకుంది. ఆమె నటించిన చిత్రాలు.. పోషించిన పాత్రుల ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాయి. నటి అభినయ, ఆమె తండ్రి ఆనంద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబ బంధాలు, అభినయ కెరీర్, ఆమె జీవితం పట్ల ఆశావహ దృక్పథం గురించి వివరంగా పంచుకున్నారు. అభినయ వ్యక్తిత్వంలోని గొప్ప లక్షణం ఏమిటంటే, ఆమె తన లోపాన్ని ఎప్పుడూ ఒక సమస్యగా భావించలేదని, ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటుందని ఆమె తండ్రి ఆనంద్ తెలిపారు. గర్వం లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండటం ఆమె మరో అద్భుతమైన గుణమని అన్నారు. కోపం వంటి విషయాల్లో పెద్దవారు సర్దుకుపోవాలని, అభినయ తల్లితో తాను మాట్లాడినంత సన్నిహితంగా ఆమెతో మాట్లాడలేకపోవడం తన లోపమని ఆనంద్ భావోద్వేగంగా వెల్లడించారు.

## ఇండస్ట్రీలో ఆ హీరో నా బెస్ట్ ఫ్రెండ్.. అప్పుల్లో ఉంటే తన పొలం అమ్మి తీరుస్తా అన్నాడు.. జగపతి బాబు..



జగపతి బాబు తన ఆర్థిక కష్టాలను, అప్పుల బాధలను, ఇల్లు అమ్మిన చేదు అనుభవాలను పంచుకున్నారు. మెటీరియలిస్టిక్ బంధాలపై, తన కుటుంబం తనకు ఇచ్చిన మద్దతును వెల్లడించారు. పరిశ్రమలో తన స్నేహితులైన అర్జున్, తారక్‌ల సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, జీవితంలో సంతృప్తిని ఎలా పొందవచ్చో వివరించారు. ప్రముఖ నటుడు జగపతి బాబు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా తాను ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్లు, వాటిని అధిగమించిన తీరు గురించి మాట్లాడారు. సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆయన, తెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ ఎన్నో అనుభవాలను చవిచూశారు. తన ప్రయాణంలో ఎదురైన కష్టాలు, కుటుంబ సంబంధాలు, జీవితం పట్ల తన ప్రత్యేక దృక్పథాన్ని వివరంగా పంచుకున్నారు. తన జీవితంలో ఒక దశలో ఐదు నక్షత్రాల హోటళ్లలో విలాసవంతమైన జీవితం గడిపిన తాను, మరో దశలో కేవలం 150 రూపాయల గదిలోనూ ఉండాల్సి వచ్చిందని జగపతి బాబు గుర్తుచేసుకున్నారు.

## మాయలేడీ విన్యాసాలు



రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'మాయలేడీ'. ప్రశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సాగే లవ్‌స్టోరీ ఇదని, కథానాయిక పాత్ర భిన్న పార్శ్వాల్లో సాగుతుందని, యాక్షన్‌కు కూడా ప్రాధాన్యత ఉంటుందని మేకర్స్ తెలిపారు.



## కబ్రాస్తాన్ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయండి మైనార్టీ సోదరులు విజ్ఞప్తి

- ఆవుల రాజిరెడ్డి ని కలిసిన మాసాయిపేట్ మండల మైనారిటీ నాయకులు

**వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట ) ఆగస్టు 4.**

మెదక్ జిల్లా మసాయిపేట్ పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మమ్మద్ మక్సుద్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవుల రాజి రెడ్డి నివాసంలో కలిసి పట్టణ కబ్రస్థాన్ (శ్మశానవాటిక) అభివృద్ధికి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్బంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న కబ్రస్థాన్ చుట్టూ రక్షణ గోడ లేకపోవడం, లోపల పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, నీటి వసతి మరియు అంతిమసంస్కారాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు (లైటింగ్, రోడ్లు) సరిగ్గా లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నామని, ప్రహరీ గోడ కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, వెంటనే స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఆవుల రాజిరెడ్డి కలిసిన వారిలో ఎండి మొక్సూద్, ఎండి మసియోద్దీన్ , షేక్ మొయినోదిన్, షేక్ మజీద్, షేక్ జుబ్బర్, మొల్సబ్ పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవి

- సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్

**హుస్నాబాద్ ఆగస్టు 04 రవీందర్ ప్రజాతీర్పు**



తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవి అని చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్ అన్నారు. చిగురు మామిడి గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్ హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, అవే పాలు బిడ్డకి మొదటి టీకా వంటిదని పేర్కొన్నారు. ఇందులో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని,6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని తెలియజేశారు. అయితే ఈ సమయంలో ఇతర పానీయాలు తాగించరాదని అన్నారు. పీహెచ్సీ డాక్టర్ ప్రిసిల్లా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు మాత్రమే కావాలని, ఇంటిదగ్గర డెలివరీలు సురక్షితం కాదని చెప్పారు. పిల్లలకి టీకాలు సరైయినా సమయంలో వేయించాలని అన్నారు. సీడీపీఓ శ్రీలత మాట్లాడుతూ, పుట్టిన వెంటనే వచ్చే పాలను ముర్రు పాలు అంటారని,అందులో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు.ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని,ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని,తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకి బాలామృతం, కోడిగుడ్లు టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల బరువులు తూచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని ప్రసాద్ , సిడిపిఓ శ్రీలత , పి.హెచ్.సి డాక్టర్ పిసిల్లా, బీసీ ప్రణీత, సూపర్వైజర్ సుల్తానా, ఏఎన్ఎం లక్ష్మి, సెకండ్ ఏ ఎన్ ఎమ్ రజిత, అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి, అనురాధ, సంపూర్ణ, ఇందిరా మరియు ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.



## జీపీ సిబ్బందికి రైన్‌కోట్లు పంపిణీ చేసిన సర్పంచ్

**రామడుగు, ఆగస్టు 04 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

వర్షాకాలంలో గ్రామ పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురుకాకుండా రామడుగు గ్రామ సర్పంచ్ మహమ్మద్ మొయిజ్ తన స్వంత ఖర్చులతో రైన్‌కోట్లు పంపిణీ చేసి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, ఇతర గ్రామ పంచాయతీ సిబ్బందికి రైన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ మొయిజ్ మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి రోజు కష్టపడుతున్న పంచాయతీ సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. వర్షాకాలంలో కూడా వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వర్తించేందుకు వీలుగా రెయిన్‌కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ సందర్భంగా సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెందోట రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్నే శ్రీలత శ్రీనివాస్, సిరిగిరి వెంకటేశం, మేడారం అర్చన అనిల్, నీలం అరుణ లక్ష్మణ్, రాగం స్వప్న రవి, ఆరీఫ్, మామిడి కుమార్, సామంతుల సుజాత తిరుపతి, మామిడి దిలీప్, మామిడి శ్రవణ్, కారుపాకల నరేష్, చందా అనిల్, సిరికొండ పల్లవి సాయితేజ లతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020